గత ఏడాది జూలై సెప్టెంబరు లో డిస్పాచ్ ఆదాయం రు. 57.53 లక్షలుకాగా ఈ సంవత్సరం అదే కాలంలో ఆదాయం రు. 73 లక్షలకు పెరిగింది. ఈ మూడు నెలల కాలంలో మొత్తం 12 రేవుల్లో 100 నౌకల నుండి 13.5 లక్షల టన్నుల ధాన్యం దింపారు

మొత్తం ఆదాయం రు 73 05 లక్షలు కాగా రు 63 41 లక్షల (86 శాతం) ఆదాయం బొంబాయి కలకత్తా మద్రాసు కాండ్ల రేవుల్లోనే వచ్చింది

ఎండగైన పండగ

మధురై అక్టోబరు 24

44 197 రూపాయలతో ఆ కుర్రాడు దీపావళి బాణాసా చేసుకునేవాడే అనుకుంటే శివకాశీలో దోస్తులతో కలిసి పండ రూపాయలు ఖర్చుపెట్టాడు కూడా ఏం లాభం సాయంత్రమే పోలీసులొచ్చి పట్టుకున్నారు

మధురై దీపావళి కొట్లో నిన్న తెల్లవారుజామునే ఆ కుర్రవాడు చాలా బడ్డాడు ఆ పాపు అతని మామే యమరూపంలో వచ్చి అమ్మకాల డబ్బంతా కాజేసి వెళ్ళిపోయాడు

కానీ ఈ విషయం పసిగట్టిన హామారీ కార్మికుడు మాత్రం పోలీసులకు క్లూ ఇచ్చాడు రు 44 వేలకు పైగా పట్టిచ్చి కార్మికుడికి పోలీసులు రు 75 పారితోషికాన్ని ఇచ్చి సంపాదించారు

ట్రాఫిక్ భద్రతావారం

హైదరాబాద్, అక్టోబరు 24

జంటనగరాలలో ట్రాఫిక్ భద్రతావారాన్ని ఈనెల 24 నుండి 30 వరకు పాటిస్తారు ఈ వారంలో రోడ్డు నియమాలను గురించి డ్రయివర్లకు పాదచారులకు తెలియజేయడం జరుగుతుంది

వి ఆర్ అవధాని జాలూకా పౌరసంబంధాల అధికారి శ్రీ వి ఆర్ పాల్ వీరభద్రరావు కాలేజీ లెక్చరర్ రావులు ప్రసంగించారు

ఆర్ టి సి జిల్లా మేనేజర్ శ్రీ కృష్ణరావు స్వాగతం చెప్పారు ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి శివాజీ కృతజ్ఞతాభివందనములు తెలిపారు

బంజరు పంపకానికి సంచార బృందం: పొదిలి తాలూకాలో

పొదిలి అక్టోబరు 23

పొదిలి తహశీల్దారు శ్రీ టి మూర్తి నాయకత్వాన, ఎస్టేట్ మెంటు డిప్యూటీ తహశీల్దారు, జూనియర్ సర్వేయరు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు మరియు ఒక గుమస్తాతో ఒక సంచార బృందంగా యేర్పడి పొదిలి తాలూకాలో యింకా మిగిలివున్న ప్రభుత్వపు భూములు ఎక్కడెక్కడ పని చేయవచ్చునో

ఈ బృందంలోని ప్రతి గ్రామములో యింకా వున్న బంజరు భూములను పరిశీలించి, అగ్రామములోగల అతిపేదవారి సంఖ్య తేల్చి, భూమిని సర్వే చేయించి యివ్వదగిన వారికి భూమిని చూపించి అప్పటికప్పుడే స్వాధీనం కూడా చేయవచ్చునన్నారు

ప్రథమముగా యీ కార్యక్రమము పొదిలి తాలూకాలోని కలుజోళపాడు గ్రామములో ఈ నెల 8 న ప్రారంభించి మూడేళ్లు మరియు తుమ్మల చెరువు గ్రామాలలో చేసినాడు. ఈ గ్రామాలలో 215 కుటుంబములు వారికి యిచ్చిన 520 00 సెంట్ల భూమికి 4 రోజులలో పట్టాలు యిచ్చారు

హరిజన దళిత వర్గాల అభ్యున్నతికి రు. 14 కోట్లు

శ్రీ మనోహర్ధనాథ్ వెల్లడి

కడప, అక్టోబరు 23

హరిజనులు, యితర దళితవర్గాలకు ఇళ్ళ నిర్మాణం, యిళ్ళ స్థలాలు, వ్యవసాయ భూములు, పట్టాలు సాంఘిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం రు. 14 కోట్ల బడ్జెట్ చేస్తున్నదని హరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ మహేంద్రనాథ్ నిన్నజమ్మలమడుగులో జమ్మలమడుగు తాలూకా హరిజన మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

హరిజనుల ఆర్థిక పరిస్థితి సాంఘిక పరిస్థితి పెరుగుదలకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

1977 మార్చి నాటికి 90 శాతం హరిజన కుటుంబాలకు యిళ్ళ స్థలాలివ్వాలనే సంకల్పంతో ప్రభుత్వ మున్నదని అన్నారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద అర్హులైన పేదకుటుంబాలను హరిజనులు, దళిత వర్గాల వారు వినియోగించుకోవాలని సభలో ప్రసంగించిన మంత్రి శ్రీ డి. ముత్యస్వామి విజ్ఞప్తి చేశారు. ఆర్థిక అసమానతల నిర్మూలనకు కుటుంబ నియంత్రణను పాటించాలని ఆయన హరిజనులకు విజ్ఞప్తిచేశారు.

సమావేశానికి శ్రీ సి. బారిరెడ్డి (మాజీ ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు మాజీ శాసనసభ్యులు శ్రీ కె. రామయ్య నివేదిక సమర్పించారు. సభలో డాక్టర్ కుమార స్వామిరాజా, శ్రీ సి. శివారెడ్డిలు కూడా ప్రసంగించారు.

వెల్లటూరులో బాలల చిత్ర కళా పోటీలు

వెల్లటూరు అక్టోబరు 23

బాలల దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా వెల్లటూరులో నవరంగ్ చిత్ర కళా కళాసమితి తరపున 8 వ 'స్పాట్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. నవంబరు 7 వ తేదీన యీ పోటీలు జరుగుతాయి

ఇందులో 3 నుండి 16 సంవత్సరాల లోపు వయసున్న బాల బాలికలు యిక్కడకు వచ్చి చిత్రాలు వేయవలసి వుంటుంది. వయసు వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులివ్వబడతాయి.

పోటీలో పాల్గొనదలచినవారు తాము చదువుకున్న పాఠశాలనుండి చదువుతున్న తరగతిని తెలియజేస్తూ ధృవీకరణ పత్రాలు తెచ్చుకోవలెను. పూర్తి వివరాలకు "వెల్లటూరి పూర్ణానందకళ్మ, కార్యదర్శి, నవరంగ్ చిత్రకళా నికేతన్, వెల్లటూరు (వయా) తెనాలి, గుంటూరు జిల్లాకు స్వంతచిరునామాగల కవరుతో సహా వ్రాయవలెను.

పామర్రులోని వివిధ పాపుయజమానులకు జరిమానాలు

విజయవాడ అక్టోబర్ 24

ఈ క్రింది సంస్థల యజమానులు ఆంధ్రప్రదేశ్ పావులు, దుకాణాల చట్టంలోని నిబంధనలు అతిక్రమించినందుకు గుడివాడ 2 వ అదనపు మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ సీతారామమూర్తి జరిమానాలు విధించారు.

పామర్రుకు చెందిన శ్రీ పూటకూరి వెంకటనారాయణకు రు. 100, శ్రీ ఉటుకూరి భాస్కరరావు రు. 60, శ్రీ పూటకూరి సత్యనారాయణకు రు. 40, శ్రీ కాజా వెంకట్రామయ్యకు రు. 20 జరిమానా విధించారు.

కృష్ణాజిల్లా లేబర్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారి శ్రీ ఎం. వెంకటరత్నం పైయజమానుల పావులను తనిఖీ చేసి కేసులు నమోదుచేశారు.

రు 5000/- విలువగల బహుమతులు గెలవండి ఎంట్రీ ఫీ లేదు
సహాయము కొరకు బహుమతులు వాచీలు కెమేరాలు చేపు రికార్డర్
మొత్తం 34 గల నమూనా రికార్డు ప్లేయర్స్ ఇపాను మోడల్ ట్రాన్సిస్టర్ కన్సోలేషన్ బహుమతులు సీల్‌ప్రెవెన్‌మీద అమెరికన్‌డిజైన్ చీరెలు ఒక నేల్స్ ప్రమోషన్ ప్లాను ప్రమోటర్ల నిర్ణయమే చివరిది ముగింపుతేదీ 10 11 1976 నమూనాలో చూపిన విధంగా 16 బాక్సుల్లను సాదా కాగితంమీద గీయాలి 9 (రెండు) నుండి 17 (పదునేడు) వరకుగల అంకెలు ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి నిలువుగా అడ్డంగా మూలగా ఎటు కూడినా 38 (ముప్పది ఎనిమిది) వచ్చునట్లు పూర్తి చేయాలి పరిశీలన తరువాత గెలుపొందినవారు పోస్టేజి ప్యాకింగు ఖర్చు చెల్లించుటకు తెలియజేయబడుతుంది బహుమతులు తీసివేయబడిన వివరాలకు లోబడివుంటు

సౌరశక్తితో విద్యుత్ ఉత్పత్తికి కృషి

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

గుజరాత్‌లోని కచ్‌లో 900 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం గల ప్రాంతమైన రాణ్‌లో విద్యుత్ ఉత్పత్తికై సౌరశక్తిని వినియోగించే పద్ధతులు కనుగొనడానికి శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు

అత్యంత ఉష్ణోగ్రత గల ప్రాంతమైన రాణ్‌లో సూర్యరశ్మికి ఆవిరై పోయే సముద్ర జలాన్ని వినియోగించడం ఈ పద్ధతుల్లో ఒకటని జాతీయ పరిశోధనాభివృద్ధి కార్పొరేషన్ నివేదిక వెల్లడించింది

సంవత్సరంలో కొంత కాలం ఈ రాణ్ ప్రాంతం ఇసుకతోనిండి ఎండిపోయి వుంటుంది మరికొంత కాలం సముద్రజలాలతోను, వర్షాలతో ఆ ప్రాంతం మునిగి తేలుతూవుంటుంది

కచ్ జలసంధిపై గల కాండ్ల సమీపంలో సముద్రానికి ఆనకట్ట కట్టడంవల్ల మూడు మీటర్ల ఎత్తునుండి జలపాతానికి నీటి తలుగుతుంది

తత్ఫలితంగా సంవత్సరానికి 20 మెగా వాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే టర్బైన్ తిరగటానికి అ జలపాతం తోడ్పడుతుందని పశ్చిమబెంగాల్‌లోని జాదవపూర్ యూనివర్సిటీకి చెందిన ముగ్గురు శాస్త్రజ్ఞులు వెల్లడించిన విషయాన్ని యీ నివేదిక ఉటంకించింది

ఎండాకాలంలో గాలిలో తేమ తక్కువగా ఉన్నప్పుడు, ఆవిరయ్యే శక్తి ఎక్కువగా ఉన్న కారణాన, రాణ్‌లోని నీరు త్వరగా పరుచుకుంటుంది టర్బైన్‌లను తిప్పడానికి సముద్రజలాలు వినియోగింపబడిన అనంతరం, ఆ నీటిని చిత్తడి ప్రాంతంలోని పల్లపు ప్రదేశాలకు ప్రవహించేలాగా చేస్తారు అక్కడే ఆ నీరు ఆవిరై పోతుంటుంది

ఈ ఆనకట్ట నిర్మాణానికి, విద్యుచ్ఛక్తి ప్లాంట్ నిర్మాణానికి అయిన ఖర్చు ఐదు సంవత్సరాలలోగా రాబట్టుకోవచ్చునని అనివేదిక తెలిపింది

సమాన స్థాయిలో డిగ్రీలు, సర్టిఫికెట్లు గుర్తింపు

భారత్ - హంగరీల మధ్య

[illegible] సమానమైనవిగా గుర్తింపబడ్డాయి,

భారతదేశంలోని హయ్యర్ సెకండరీ స్కూలు లీవింగ్ సర్టిఫికెట్, ప్రీ-యూనివర్సిటీ సర్టిఫికెట్-హంగరీలో 12 సంవత్సరాల తర్వాత జారీచేసే జిమ్నాజియం లేక స్పెషలైజ్డ్ సెకండరీ స్కూలు సర్టిఫికెట్‌లతో సమానంగా గుర్తింపబడ్డాయి ఈ ఒప్పందంపై విద్యాశాఖ మంత్రి బ్రో॥ నూరుల్‌హసన్, హంగరీ విద్యాశాఖ మంత్రి డా॥ కర్లోవ్‌పొలిన్‌స్కై సంతకాలు చేశారు

భారతదేశంలోని పి హెచ్ డి హంగరీలోని "కాండిడేట్ ఆఫ్ సైన్సు"కు సమానం అదేవిధంగా భారతదేశంలోని డాక్టర్ ఆఫ్ సైన్సు, లిటరేచర్ లేక లా డిగ్రీలు హంగరీలో డాక్టర్ ఆఫ్ సైన్సుకు సమానం

1962 భారత హంగరీ సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు శాస్త్రభవన్‌లో జరిగాయి

ఈ ఒప్పందంవలన రెండు దేశాలమధ్య శాస్త్రజ్ఞులను పరిశోధన శాస్త్రీయ పరిశోధన, విద్యాసంస్థల్లో ఉద్యోగులను మార్పిడిచేసుకొనే అవకాశం వుంటుంది

డిగ్రీల సమానత విషయంలో ఇంతవరకు భారతదేశం, సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీ జెకోస్లొవేకియా, బల్గేరియాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది

ఒప్పందంపై సంతకం చేయబోయే ముందు డా॥ పొలినెస్కు ఢిల్లీ యూనివర్సిటీలో హంగరీ భాషలో రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సుకు ప్రారంభోత్సవంచేశారు

విమానం చోదకునిగా సంజయ్‌గాంధీ

అమృత్‌సర్ (పంజాబ్), అక్టోబరు 21

ఢిల్లీనుండి తన ప్రైవేటువిమానాన్ని తానే నడుపుకొంటూ శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడకు వచ్చారు

అయన వెంట యూత్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి అంబికా సోని ఒక పైలెట్ కూడా ఆ విమానంలో వున్నారు ఆ విమానంలో 4 సీట్లు మాత్రమే వున్నాయి

ఇక్కడకు సమీపానగల రాజాసాన్సి విమానాశ్రయంలో పంజాబ్ ముఖ్య మంత్రి శ్రీ జైల్ సింగ్, పి సి సి అధ్యక్షులు శ్రీ మొహిందర్ సింగ్‌గిల్, తదితరులు ఆయనకు స్వాగతం చెప్పారు

మద్రాసు-గూడూరు సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలు నేడే-

మద్రాసు, అక్టోబర్ 23

రేపటినుండి దక్షిణ రైల్వే మద్రాసు-గూడూరు సెక్షన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్ళు మామూలు మార్గానే నడుస్తాయి

క్రితంవారం కురిసిన భారీవర్షాలకు రైలు మార్గానికి గండ్లు పడటంవలన రైళ్ళ రాకపోకలను మళ్ళించాల్సివచ్చింది

నెం 51/52 మద్రాస్ - హజరత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ (టాక్ ఎక్స్‌ప్రెస్) నెం. 38/37 మద్రాసు - హౌరా జనతా ఎక్స్‌ప్రెస్, నెం 90089 మద్రాస్ - బ్రకోలో స్టీల్ సిటిఎక్స్‌ప్రెస్; నెం 17/18 మద్రాసు జమ్మూ తాయి జనతాఎక్స్‌ప్రెస్‌లు కూడా మామూలు మార్గాన్నే నడుస్తాయి

అక్టోబర్ 15 నుండి నెం 71/72 మద్రాస్ విజయవాడ ప్యాసింజర్ రైళ్ళు, నెం 77/78 మద్రాస్-విజయవాడ పార్సిల్ పాసింజర్‌రైళ్ళు ఈ మార్గాన నడుస్తాయి

అధికార భాషా కమిషన్‌కు అధికారేతర సభ్యుల నియామకం

హైదరాబాదు, అక్టోబరు 23

శ్రీయుతులు జి సి వి సుబ్బారావు (వైస్ చైర్మన్), యస్ వం దిమ్మాళి, ఇ వెంకటేశ్వరరావులు రాష్ట్ర అధికార భాషా కమిషన్ అధికారేతర సభ్యులుగా నియమించబడినట్లుగెజట్ ప్రకటనతెలిపింది

రాజ్యాంగ సవరణలపై అశోక్ మెహతా

న్యూఢిల్లీ, అక్టోబరు 23

రాజ్యాంగంలో మార్పులు చేయడానికి ఎన్నికలు జరిపి వాటి ఫలితాలు వచ్చే వరకూ వేచివుండి అధికార పార్టీ ఉద్దేశిత ప్రదర్శించాలని సిండికేట్ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ అన్నారు.

రాజ్యాంగాన్ని తిరిగి రూపొందించేందుకు రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటుచేయాలని కొన్ని రాష్ట్రాల కాంగ్రెస్ లెజిస్లేచరుపార్టీలు చేస్తున్న డిమాండ్‌పై వ్యాఖ్యానిస్తూ నూతన రాజ్యాంగం అవసరమా ? లేదా, అన్న విషయాన్ని నిర్ణయించవలసింది ప్రజలేనని, అంతేగాని పార్లమెంట్‌గాని, ప్రభుత్వంగాని ఆ అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి వీలులేదని శ్రీ మెహతా అన్నారు.

ఆస్పత్రినుండి శ్రీ జయప్రకాశ్ విడుదల

బొంబాయి, అక్టోబరు 23

జస్లోక్ ఆస్పత్రినుండి శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు నేడు విడుదల చేసినట్లు ఆస్పత్రి ప్రతినిధి సమాచార్ విలేకరికి తెలిపారు.

భారత రాయబారితో చైనా ఉప ప్రధాని భేటీ

హాంగ్‌కాంగ్, అక్టోబరు 23

పెకింగ్‌లోని భారత రాయబారి శ్రీ కె.కె నారాయణ చైనా ఉపప్రధాని నేటి రాత్రి కలుసుకొన్నట్లు సదరు చైనా వార్తాసంస్థ తెలియచేసింది

అయితే సమావేశం వివరాలను తెలియచేయలేదు

సోవియట్‌లో మూఢవిశ్వాసాల తొలగింపు

విజయవాడ అక్టోబరు 23

విద్యాసౌకర్యాలను అభివృద్ధి పరిచి ప్రజలను విద్యావంతులను చేయటం ద్వారా సోవియట్ ప్రభుత్వం ప్రజలలో మూఢవిశ్వాసాలను తొలగించిందని ఇక్కడ హేతువాద సమాఖ్య అధ్యక్షులు 'సమాజంలో మూఢవిశ్వాసాలు' అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ నరేంద్రదేవ్ వివరించారు

మతపరమైనసాహిత్యాన్ని మతమౌఢ్యం, అంధభక్తితోకాక కేవలం సాహిత్యంగానే సోవియట్ ప్రజలు చూస్తారని ఆయన అన్నారు

శ్రీ ఈశ్వరప్రసాద్ చర్చను ప్రారంభించారు శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ శ్రీయుతులు చక్రపాణి, దొడ్ల రామారావు, సి వి యస్. శీతారామయ్య, అశోక్ కుమార్‌లు చర్చలో పాల్గొంటూ మూఢవిశ్వాసాలను తొలగించవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు

తొలుత శ్రీరాయం వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ పి. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు

రోడ్డు ప్రమాదంలో ఏటా 15 వేల మంది మృతి

కలకత్తా, అక్టోబర్ 23

భారతదేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలతో దాదాపు 15 వేల మంది మృతి చెందుతున్నారు.

ఇందువల్ల దాదాపు రు. 48 కోట్ల నష్టం సంభవిస్తుంది.

ఇక్కడ జరుగుతున్న అఖిలభారత రోడ్ల భద్రతా మహాసభ నేడు చివరిరోజున విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఈ సమస్య మెట్రోపాలిటన్ నగరాల్లో తీవ్రంగావుందని, మొత్తంప్రమాదాలు 50శాతం ఈనగరాల్లోనే జరుగుతున్నట్లు తెలియ చేసింది.

దేశం నలుమూలలనుండి 150 మందికి పైగా ప్రతినిధులు హాజరైన ఈ మహాసభ రోడ్ల ప్రమాదాలను నివారించేందుకు సాధ్యమైనంత త్వరలో జాతీయ రోడ్ల భద్రతా మండలి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.

మెట్రోపాలిటన్ నగరాల్లో రహదారుల నిర్మాణం, నిర్వహణ పథకాలను చేపట్టడానికి ట్రాఫిక్ కంట్రోలు, పార్కింగ్ సౌకర్యాలకు ఒకే ట్రాఫిక్ అథారిటీ వుండాలని, లక్షకు పైగా జనభావున్న నగరాల్లో ట్రాఫిక్ ఇంజనీరింగ్ విభాగాలను నెలకొల్పాలని మహాసభ సూచించింది.

28 స్థానాలకు 146 మంది పోటీ

శ్రీనగర్ అక్టోబర్ 23

వచ్చే నెలలో శ్రీనగర్ మునిసిపల్ కమిటీకి జరుగనున్న ఎన్నికల్లో మొత్తం 28 స్థానాలకు మొత్తం 146 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు

శ్రీనగర్ మునిసిపల్ కమిటీకి, అనంతనాగ్, బరాముల్లా స్పోర్టల పట్టణ ప్రాంత కమిటీల ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి నేడే చివరిరోజు

అన్ని సీట్లకూ నేషనల్ కాన్ఫరెన్స్ పోటీచేస్తున్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు కాంగ్రెస్ ఎన్ని సీట్లకు పోటీచేస్తోంది యింకా తెలియచేయలేదు. ఈ ఎన్నికలలో పాల్గొనరాదని కాంగ్రెస్ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి అయితే ఈ వార్తలను ధృవీకరించడానికి లేదా తిరస్కరించడానికి కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధి ఒకరు తిరస్కరించారు.

ఇయాన్‌స్మిత్‌తో బ్రిటన్ ప్రతినిధి చర్చలు

జెనీవా, అక్టోబరు 23

బ్రాస్‌లోని బ్రిటన్ ప్రతినిధి బర్నర్ రిచర్డ్ రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌తో నేడు గంటపాటు చర్చలు జరిపారు

రొడీషియా సమస్యపై వచ్చే గురువారం నాడు జరుగనున్న సమావేశానికి రిచర్డ్ అధ్యక్షులు

చర్చల అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రొడీషియా సమస్యపై అంగీకారం కుదిరేందుకు అవకాశాలున్నాయని అన్నారు,

అయితే రొడీషియాప్రధాని స్మిత్ మాట్లాడుతూ సమావేశం ఫలితాలపై అంత ఆశాభావాన్ని వ్యక్తం చేయలేదు మాకు అనేక సమస్యలున్నాయని ఆయన అన్నారు

తాత్కాలిక ప్రభుత్వంలో పోలీసు, సైనిక శాఖలు శ్వేతజాతి ఆధిపత్యంక్రిందనే వుండాలన్న తన వాదనను పునరుద్ఘాటించారు

జాషువాకొమా ప్రకటన

లండన్, అక్టోబరు 23

రొడీషియా జాతీయ నాయకుల వ్యక్తిగత కోర్కెలు జెనీవా చర్చలు భగ్నం కావటానికి అనుమతించబోమని రొడీషియా జాతీయ నాయకులు జాషువాకొమా నిన్న ఇక్కడ తెలిపారు

జెనీవా సమావేశంలో పాల్గొనేందుకు వెళుతూ ఆయన ఇక్కడికి వచ్చారు

జాతీయ నాయకులలో కొన్ని విభేదాలు వున్నప్పటికి ప్రధాన సమస్యపై మౌలికంగా అంగీకారం వుందని అన్నారు కీసింగర్ ప్రతిపాదనల విషయంలో జేరసాలాలకు తావులేదన్న స్మిత్ వాదనను తాము అంగీకరింప బోమని అన్నారు.

యూరప్‌లో భారీఎత్తున కిరాయి గూండాల రిక్రూట్‌మెంట్

ఐ.రా.స. అక్టోబరు 22

ఆఫ్రికా దక్షిణాన విముక్తి పోరాటం ఉధృతమయితే కొద్దీ యూరప్, అమెరికాలో కిరాయి గూండాల రిక్రూట్‌మెంట్ తీవ్రతరమయింది.

జాతీయ విముక్తి పోరాటాలను దెబ్బతీసేందుకు జరిగే ఈ కిరాయిమూక రిక్రూట్‌మెంట్‌ను నిషేధించేఅంతర్జాతీయ యంత్రాంగాన్ని సృష్టించాలని క్యూబా కోరింది.

ఐ. రా. స. సామాజిక, మానవత, సాంస్కృతిక వ్యవహారాల కమిషన్‌లో క్యూబా ప్రతినిధి మిగెల్ ఆల్వాన్సో విన్న ప్రసంగించారు.

కిరాయి గూండారిక్రూట్‌మెంట్, శిక్షణ, వారికి డబ్బులివ్వడం నిషేధించాలనీ తమ భూభాగాలలోకి వారు రాకుండా ప్రయాణ సౌకర్యాలను బంద్ చేయాలనీ 20 ఆఫ్రికన్ దేశాలు ప్రవేశపెట్టిన తీర్మానంపై కమిషన్ చర్చిస్తోంది

దక్షిణాఫ్రికాకు అత్యంత అధునాతనమైన సాంకేతిక ఆయుధాలను అమెరికా ఫ్రాన్స్, బ్రిటన్ పశ్చిమజర్మనీలు భారీ ఎత్తున సరఫరా చేస్తున్నాయని అల్వాన్సో వెల్లడించారు

అంగోలా విముక్తి పోరాటం సాగే సమయం పాపులర్ మూవ్‌మెంట్ విముక్తి సేనను దెబ్బతీయడానికి అమెరికా, బ్రిటన్ ఫ్రాన్సు, పశ్చిమజర్మనీలు లక్షలాది డాలర్లు పోసి యూరప్ రౌడీగ్యాంగ్‌లనూ ఆయుధాలనూ దక్షిణాఫ్రికాకు పంపిన విషయం విదితమే.

పాల ఉత్పత్తిదార్ల సంతాపం

విజయవాడ, అక్టోబరు 23

రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి మంత్రి శ్రీ ఎన్ వెంకట్రామిరెడ్డి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ ఈ నెల 16న యిక్కడ సమావేశమైన విజయవాడ పాల ప్రాసెస్టు పాల ఉత్పత్తిదారుల సంఘం ఒక తీర్మానం ఆమోదించింది

సమావేశానికి శ్రీ వల్లభనేని రంగయ్య అధ్యక్షత వహించారు

వెనుకబడిన ప్రాంతాలలోనూ, మెట్ట ప్రాంతాలలోనూ పాల సేకరణకు బాగా ఎక్కువ ఖర్చు అవుతున్నవనీ, అట్టి ఖర్చులను ఉత్పత్తిదారులపై విధింపకుండా ప్రభుత్వమే భరించాలని మరో తీర్మానంలో ప్రభుత్వాన్ని సమావేశం కోరింది

ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆధ్వర్యాన చినకాకానిలో రైతుల సదస్సు

[విశాలాంధ్ర విలేకరి]

మంగళగిరి, అక్టోబరు 23

మంగళగిరికి మైళ్ళు దూరంలో వున్న చినకాకాని గ్రామంలో ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే యీనెల 19న రైతుల సదస్సు జరిగింది

శ్రీ మహమ్మద్ పుల్లాహ్ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్) అధ్యక్షత వహించారు

శ్రీ యస్ వెంకట్రావు (అగ్రా కెనమిస్ట్ గుంటూరు యస్ సి ఐ) సభికులకు స్వాగతం చెబుతూ కేంద్ర ప్రభుత్వం అధ్వర్యాన 20 సంవత్సరాల క్రితం ఏర్పడిన యీ సంస్థ రైతులకు చేస్తున్న సేవను వివరించారు

మంచి ఎరువులు, రైతులకు అందింపడమే ఈ సంస్థ లక్ష్యం అని, ఎరువుల వాడకం గురించి, భూమి స్వభావాన్ని బట్టి రైతులకు ఉచితంగా సలహాలిచ్చి తోడ్పడటం జరుగుతుందని రైతులు ఎరువూ వాటిని ఉపయోగించుకొని పంట దిగుబడిని పెంచుకొని లాభపడాలని కోరారు

ఈ సభలో ప్రత్తి, మిర్చి, వరిపైరుకు సంబంధించిన స్పెషలిస్టులు శ్రీ కె రామమోహనరావు (ఎంటమాలజిస్టు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ ఆఫ్ పెస్టిసైడ్స్ ప్రాజెక్టు (బాపట్ల) శ్రీ వి డి యస్ జయానందం (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్) గుంటూరు) శ్రీ టి. జయరామారావు (అగ్రా కెమిస్ట్రు యస్ సి ఐ.) శ్రీ యస్ శ్రీరామచంద్రమూర్తి (వెజిటబుల్ బ్రీడర్ బిల్లిన్ లాంఫారం), శ్రీ వరదాచారి (ఎ ఎ జి కాటన్ స్పెషలిస్టు) శ్రీ పకీరారెడ్డి (వి డి వో మంగళగిరి) ప్రత్తి, వరి, మిరప పైర్లకు వచ్చే తెగుళ్లు గురించి, వాటిని నివారించుకోవటానికి రైతులు అనుసరించవలసిన పద్ధతులు, వాడవలసిన మందులు గురించి వివరించారు.

రైతులందరు కలసి హెలికాప్టర్ విమానాన్ని ఉపయోగించితే చూమూలు మందు చల్లి దానికంటే అదనంగా ఏ మీ కాదని పురుగు నివారణకు ఎక్కువ అవకాశం వుంటుందని వివరించారు.

రైతులు తామెదుర్కొంటున్న సమస్యలు ఎరువులు, తెగుళ్ళ మందులు వాడకంలో తమకు జరుగుతున్న లాభనష్టాలు గురించి ప్రశ్నించి వివరమైన సమాధానాలు పొందారు.

సభకు ముందు వ్యవసాయ శాఖ నివేదికలు రైతులను వెంటబెట్టుకొని ప్రత్తి, వరి, మిర్చి వేసిన పొలాలను పరిశీలించి వచ్చారు.

పేదలకు స్టేట్ బ్యాంకు రుణ సహాయం

చిన్నకాకాని గ్రామంలోని పేద వర్గాల వారికి బుట్టలు అల్లుకొనుటకు 22 మందికి, జాలితాలను తయారుచేశారు. ఎర్లు బిండ్లు కొనుగోలుకు పేద రైతులకు 33 మందికి రు 1.00 లక్షలు రుణ సహాయం మంగళగిరి స్టేట్ బ్యాంకు వారు చేశారు

ఈ సందర్భంగా చిన్న కాకాని గ్రామంలో బహిరంగసభ జరిగింది వెయ్యి మంది హాజరైన బహిరంగ సభకు శ్రీ యార్లగడ్డ సుబ్బారావు అధ్యక్షత వహించారు గుర్రం శివలింగయ్య (గ్రామ కమ్యూనిస్టు కార్యదర్శి) తరియ వాక్యాల అనంతరం జనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, వి డి ఓ శ్రీ పకీరారెడ్డి, మందడం గ్రామ సర్పంచ్ శ్రీ అబూరి నాగేశ్వరరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచి మేనేజరు శ్రీ కె వి రమణరావు, స్మాల్ స్కేల్ మేనేజరు శ్రీ ఆర్ మల్లికార్జునరావు, పీడ్లు ఆఫీసరు శ్రీ సి కామేశ్వరావులు మాట్లాడుతూ రుణగ్రహీతలు తాము తీసుకున్న అప్పు సకాలంలో చెల్లించి పేద వర్గాలు మరికొందరు రుణసౌకర్యం పొందేందుకు దారిచూపాలని, తీసుకున్న రుణం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు

మంగళగిరిలో 253 వేసెక్టమీ ఆపరేషన్లు

మంగళగిరి పంచాయతీ సమితి అధ్వర్యంలో వి డి వో శ్రీ పకీరారెడ్డి ఎర్రమంజిలో మెడికల్ ఆఫీసర్ క్యాంప్ ఇన్ చార్జి డాక్టర్ సుధీర్ నాయకత్వాన అక్టోబర్ 5 వ తేదీన మంగళగిరిలో ప్రారంభించిన వేసెక్టమీ క్యాంపులో 18 వ తేదీ వరకు 253 వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు, క్యాంపు జయప్రదంగా నిర్వహించబడుతున్నది.

వార్ధంరోజుల్లో 172 ట్యూబెక్టమీలు, వేసెక్టమీలు ఆపరేషన్లు

తిరువూరు సమితిలో

తిరువూరు, అక్టోబర్ 23

తిరువూరు పంచాయతీ సమితిలో అక్టోబర్ 8 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు తిరువూరు పంచాయతీ సమితి అధ్వర్యంలో 130 వేసెక్టమీ, 42 ట్యూబెక్టమీ ఆపరేషన్లు జరిగాయి. గంపలగూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. లక్ష్మణరావు ఆపరేషన్లు చేశారు.

తిరువూరు తహసిల్దారు, వి. డి. ఓ తదితర సిబ్బంది, స్టెరిలైజేషన్ ఆపరేషన్లు జాబితాలను తయారుచేశారు.

క్రీడారంగం

ఆంధ్రజట్టుచే 201/8 పరుగులు

హుబ్లీ, అక్టోబర్ 23

ఆంధ్రా- కర్నాటక జట్లమధ్య యిక్కడ జరుగుతున్న మూడు రోజుల రంజీట్రోఫీ పోటీలో నేడు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్రజట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

ఓపెనర్ స్పిన్నర్ చంద్రశేఖర్ అద్భుతంగా బౌలిచేసి 74 పరుగులకు 4 వికెట్లు తీసుకున్నా లంచ్‌విరామసమయానికి ముందు ఒక దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆంధ్రజట్టును కె శంకర్ అవుట్ కాకుండా 51 పరుగులలో, పాత్రుడు అవుట్ కాకుండా 32 పరుగులతో అదుకున్నారు.

కర్నాటక జట్టులోని ఫీల్డర్స్ కనీసం అరడజను క్యాచ్‌లు జారవిడవడంతో ఆంధ్ర జట్టు పుంజుకో గల్గింది శంకర్ 51 పరుగులతో నాలుగు బౌండరీలు, పాత్రుడు చేసిన 32 పరుగులలో రెండు బౌండరీలు ఒక సిక్సర్ వున్నాయి

కర్నాటక జట్టులోని ప్రసన్న 36 పరుగులకు ఒక వికెట్టు, జయప్రకాష్ 33 పరుగులకు రెండువికెట్లు, విజయకృష్ణ 18 పరుగులకు ఒక వికెట్ తీసుకున్నారు

ఆంధ్రజట్టులో వి. రామప్రసాద్ 20 పరుగులు, కె. శాన్కర్ రామమూర్తి 46 పరుగులు, హెచ్. రాంప్రసాద్ 28 పరుగులు చేశారు

పాక్ జట్టుచే 289/3 పరుగులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

పాకిస్తాన్ - న్యూజిలాండ్‌ల మధ్య హైదరాబాద్ - (సింధ్‌లో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీలో నేడు మొదటి రోజున ఆటముగిసే సమయానికి పాకిస్తాన్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసిందని పాక్ రేడియో తెలియచేసింది.

డి సి ఎం. ఫుట్‌బాల్ ఫైనల్స్ పోటీ "డ్రా"

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

ఇక్కడ జరుగుతున్న డి. సి. ఎం ఫుట్‌బాల్ పోటీల్లో నేడు ఫైనల్స్‌లో ప్రస్తుత చాంపియన్లు హాంగ్‌యాంగ్ యూనివర్సిటీ (దక్షిణ కొరియా), సరిహద్దు భద్రతా దళం (జలంధర్) జట్ల మధ్య పోటీ డ్రాగా ముగిసింది ఏజట్టు కూడా గోలులు చేయలేదు

పోటీ డ్రాగా ముగిసిన అనంతరం అదనపు సమయాన్ని యివ్వలేదు. పోటీ తిరిగి రేపు జరుగుతుంది

315 పరుగులకు హైదరాబాద్ డిక్లేర్

వరంగల్, అక్టోబరు 23

హైదరాబాద్ - కేరళ జట్ల మధ్య నేడిక్కడ ప్రారంభమైన రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో హైదరాబాద్ జట్టు ఏడు వికెట్లకు 3 5 పరుగులు సాధించి మొదటి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది

ఆట ముగిసే సమయానికి కేరళజట్టు రెండు వికెట్లకు 32 పరుగులు చేసింది.

389 పరుగులకు తూర్పు మండలం ఆలౌట్

అహమ్మదాబాద్ అక్టోబరు 23

పశ్చిమ మండలం - తూర్పు మండలం జట్ల మధ్య యిక్కడ జరుగుతున్న నాలుగు రోజుల దులీప్‌ట్రోఫీ క్రికెట్ క్వార్టర్ ఫైనల్ పోటీలో నేడు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి పశ్చిమ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్టు నష్టపోకుండా 41 పరుగులు చేసింది.

అంతకుముందు తూర్పు మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 389 పరుగులకు ఆలౌట్ అయింది తూర్పుమండలం జట్టు కెప్టెన్ అంబర్ రాయ్ 127 పరుగులు, పి సి పోద్దార్ 64 పరుగులు, పి. నందా 59 పరుగులు చేశారు

పశ్చిమ మండలం జట్టులోని ఉదయ్ జోషి 118 పరుగులకు 5 వికెట్లు, షిండాల్కర్ 89 పరుగులకు 2 వికెట్లు పర్సానా 69 పరుగులకు 2 వికెట్లు తీసుకున్నారు.

సెంట్రల్ జోన్‌చే 170/4 పరుగులు

చండీఘర్, అక్టోబరు 23

ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్ పోటీలో సెంట్రల్‌జోన్ నేడు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది

ఉత్తర మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 327 పరుగులకు అంతా అవుట్ అయ్యారు.

గుంటూరులో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు

గుంటూరు, అక్టోబరు 23

ఎ పి యస్ ఆర్ టి సి. -రిక్రియేషన్ క్లబ్బు ఆధ్వర్యాన అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు ఈ నెల 21 వ తేదీ నాయంత్రం శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను జిల్లా పోలీసుఅధికారి శ్రీ వి. పి.వి. నాయర్ ప్రారంభించారు

ఎ సి. యస్ ఆర్ టి సి. జాయింట్ జనరల్ మేనేజర్ క్రీడా పతకాన్ని ఆవిష్కరించారు

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ అనంత అధ్యక్ష వహించారు. జిల్లా మేనేజర్ శ్రీ సిహెచ్. రామచంద్రరావు స్వాగతం పలికారు.

వివిధ జిల్లాలనుంచి వచ్చిన క్రీడాకారులు వందనాన్ని ముఖ్య అతిథి శ్రీ వి. పి. వి. నాయర్ స్వీకరించి, కప్పాలనుఎగురవేశారు.

అనంతరం రూరల్ నేషనల్ పోటీలో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ రూరల్ బాలికల కబడీటీము ఎన్నికయినట్లుప్రకటించారు. అటుకుముందు క్రీడాకారులను శ్రీ మతి అనంతకు పరిచయం చేశారు.

ఈ పోటీలు ఈనెల 24 వరకు జరుగుతాయి.

రైతులకు తక్షణ సాయం

మధిర తాలూకాలో రైతు సదస్సు విజ్ఞప్తి

ఖమ్మం, అక్టోబరు 23

మధిర తాలూకాలో అనావృష్టి పరిస్థితి దృష్ట్యా, తక్షణ సహాయానికై మధిర తాలూకా రైతు సంఘ సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

సదస్సు ఈ నెల 11వ తారీఖున శ్రీ యలగందుల వెంకయ్య అధ్యక్షతన జరిగింది జిల్లాసంఘ అధ్యక్షులు, కర్నాటి కిష్టయ్య, రైతునాయకులు శ్రీ రావిళ్ళ జానకిరామయ్య, జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ వానిరెడ్డి వెంకటపతి తాలూకాలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను వివరించారు ప్రభుత్వము కౌలురేటుమినహాయింపు, తక్షణ సాయం యివ్వాలని సదస్సు కోరింది

శ్రీ రాజిరెడ్డి విజ్ఞప్తి

వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు, వ్యవసాయ కార్మికులకు తక్షణ సహాయం అందజేయాలని జిల్లాకలెక్టరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ టి. రాజిరెడ్డి ఇటీవల ఒక మెమోరాండం సమర్పించారు.

మెమోరాండంలో ఈ క్రింది అంశాలున్నాయి :

తొలుత అతివృష్టివల్ల జిల్లాలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. వర్షాభావంవల్ల రాబీ సీజన్‌లో పంటకు అస్కారం లేకుండా పోయింది.

వరిపంట అశాజనకంగావున్నా తెగుళ్ళు, వర్షాభావంవల్ల జిల్లాలోని ఎక్కువ భాగంలో బాగా దెబ్బతిన్నది. ఫలితంగా పశుగ్రాసం కొరత ఏర్పడింది. వ్యవసాయ కార్మికులు నిరుద్యోగం ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం ద్వారా రైతుకు ఆదాయం తగ్గిపోయి రుణభారంతో క్రుంగిపోతున్నారు. ఈ తీవ్ర పరిస్థితి దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

రైతులు తమ ఆర్థిక అవసరాలకొరకు పలు సంస్థలవద్దకు వెళ్ళవలసి రావటంవల్ల వ్యయప్రయాసలు పెరుగుతున్నాయి. అందువల్ల రైతు రుణ పరిమితిని తెలిపే పాస్‌బుక్ అందజేసి ఒకే సంస్థ ద్వారా సహాయం అందునట్లు చూడాలి.

రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరతోపాటు రైతు చెల్లించే స్థితిలో లేనందున ఈ సంవత్

ఘర్షణ ధోరణికి స్వస్తిచెప్పి కలిసికట్టుగా కృషి చేయండి

ఆంగ్లో ఇండియన్ అసోసియేషన్ సభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 23

"మొత్తం మనశాంతి జీవనంలో" సంఘర్షణాత్మక ధోరణి వదనాడి కలిసికట్టుగా కృషి చేయడం నేర్చుకోవాల్సిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పిలుపిచ్చారు.

ఇక్కడి అలిండియా ఆంగ్లో-ఇండియన్ అసోసియేషన్ వార్షిక సాధారణ సమావేశంలో మాట్లాడుతూ ఆమె పై విధంగా అన్నారు.

దేశంలో నెలకొనివున్న భాషా వైరుధ్యాలను ప్రస్తావిస్తూ, సహకార భావనను పెంపొందించడంపై అత్యధిక ప్రాధాన్యత యివ్వడానికి తామిప్పుడు కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

"నిజానికి, మొత్తంమన జాతి జీవనంలో సంఘర్షణాత్మక వైఖరిని మసంవిడనాడి కలిసికట్టుగా పనిచేయడం నేర్చుకోవాలని ఆమె అన్నారు.

"ఆంగ్లో ఇండియన్ పాయలకు చెందిన ప్రతినిధులు దేశం నలుమూలల నుండి పెద్దయెత్తున సమావేశంలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా మైనారిటీలవల్ల ప్రభుత్వ ఆందోళనను శ్రీమతి గాంధీ పునరుద్ఘాటించారు.

మైనారిటీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి అవసరమని ఆమె తెలిపారు.

మూతనమ్యకాలు అసూయలు, పాతబడ రోధాలు లేకుండా సహనం మాత్రమేగాక పరస్పర గౌరవం పునాదిగా పూర్తి సహనత్వంగల భారతను నిర్మించడం ప్రభుత్వ లక్ష్యం.

అందరికీ అభివృద్ధి చేయవలసి వుంటాయి. సహకారంద్వారా బలమైన సాధించడానికి భిన్నత్వం పునాదులని కోరుకుంటాం. అయితే ఆ ఐక్యతను ఏకత్వంతో గందరగోళం చేయరాదు

కులాలు, తరగతుల మధ్య ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య ఆర్థిక అసమానతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటి. ప్రాంతీయ అసమానతల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యాలలో ఒకటి. ఈ విషయంలో చెప్పుకోదగినమేరకు ప్రగతి సాధించాం.

దేశంలో ఏ ప్రాంతమూ గతంలో వలె ఉంటరిగాలేదు. అనేక తెగల కులాలయి బ్బందు లమ తొలగించేందుకు విద్య, రిక్రూట్‌మెంట్ విధానాలు ఎంతోతోడ్పడ్డాయి. కాని గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దామని చెప్పడానికి యింకా ఎంతో చేయాల్సి వుందని ప్రభుత్వానికి తెలుసు.

మైనారిటీలకు ఎల్లప్పుడూ ప్రభుత్వ సానుభూతి తోడ్పాటువుంటుంది. వారి సమస్యలు నన్నిటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనేవుంది.

మైనారిటీ వర్గాలు కొన్ని సందర్భాలలో వారి విద్యా సంస్థల గురించి ఆందోళన చెందాయి అవగాహన ద్వారా వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రయత్నించింది అని శ్రీమతిగాంధీ చెప్పారు.

ఇంగ్లీషు భాషకు భారతలో స్థానంవుంది. యిది ఆంగ్లో-ఇండియన్లమాతృభాషమాత్రమే గాక యితర దేశాలను, ప్రపంచ ఘటనలను దోరణులను వ్యక్తపరచు అర్థం చేసుకొనడానికి పరస్పరం విషయాలను తెలుసుకోవడానికి ప్రజలకు తోడ్పడే భాష కూడా.

విద్య, వాణిజ్యం, శాస్త్రీయ రంగాలలో ఇంగ్లీషు ప్రాముఖ్యత పెరుగుతున్నందువల్ల ప్రసంగంలో ఇంగ్లీషు అర్థయనం విస్తరిస్తోందని ప్రధాని అన్నారు.

అఖిల భారత ఆంగ్లో ఇండియన్ల సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఇ. టి. దారో స్వాగతం చెప్పారు సంఘ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ అంథోనీ ప్రసంగించారు.

మచిలీపట్నం స్వాతంత్ర్య సమర యోధులసంఘ ఎన్నికలు

మచిలీపట్నం, అక్టోబరు 23

మచిలీపట్నం డివిజన్ స్వాతంత్ర్య సమర యోధుల సర్వసభ్య సమావేశం మచిలీపట్నం కాంగ్రెసు కార్యాలయంలో ఈ నెల 15 వ తేదీన జరిగింది.

సమావేశానికి శ్రీ గోవాడి నిరీక్షణరావు అధ్యక్షతవహించాడు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు గోవాడ నిరీక్షణరావు, తోడ పెదమాళ్ళు, పందం లక్ష్మి పెడమాళ్ళు, మర్రి వెంకటేశ్వరరెడ్డి, లింగమనేని వెంకట్రామయ్యలు వరుసగా అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికయ్యారు.

కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధుల యూనిట్ చైర్మన్ శ్రీ పల్లభనేని రామబ్రహ్మం ఎన్నికలనిర్వహించారు.

శ్రీ సామన ప్రహ్లాద మృతి

నిడదవోలు, అక్టోబరు 23

అఖిల భారత కమ్యూనిస్టుపార్టీలో 25 ఏళ్ళు పనిచేసిన కార్యకర్త శ్రీ సామన ప్రహ్లాద యీ నెల 18 న నిడదవోలులో గుండెపోటు వల్ల మృతి చెందారు.

ఆయన వయస్సు 65 సంవత్సరాలు, భార్య, నలుగురు కుమారులు ఒక కుమార్తె వున్నారు.

అంతిమయాత్రలో కమ్యూనిస్టు,కాంగ్రెస్ పార్టీల, ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంస్థల కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు

శ్మశాన వాటికలోజరిగిన సంతాప సభలో పట్టణ కమ్యూనిస్టు, కాంగ్రెస్‌పార్టీల కార్యదర్శులు, శ్రీ టి. వి. రత్నం, శ్రీ చెన్నాపురపు భాస్కరరావు, యింకా శ్రీయుతులు జి. సత్యనారాయణ, వి. మూరయ్య, నాగూర్ సాహెబ్, ఎం. అప్పారావు, సయ్యద్ అహ్మద్, డా॥ వి. రాజారావు ప్రభృతులు జోహార్లర్పించారు శ్రీ సాల్మన్ రాజు సభకు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు కొంపెల్లి కామేశ్వరరావు, రొంటాల రాయుడు, నీలపు వెంకటరెడ్డి, గుజ్జు వెంకటరావు, సాగి రాజారామరాజు శ్రీ ప్రహ్లాద కుటుంబాన్ని పరామర్శించారు.

(వి. వి.)

లేగదూడల సంరక్షణ శిబిరము

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యములో

కంకిపాడు, అక్టోబరు 23

కంకిపాడు ప్రాంతీయ ఎళ్ళ గణాభివృద్ధి కేంద్రానికి చెందిన పడమట గ్రామములో యీ నెల 19వ తేదీన లేగదూడల సంరక్షణ శిబిరము ఏర్పాటు చేయడమైనది. ఈ శిబిరములో దాదాపు 400 లేగ దూడలకు మందును యివ్వడము జరిగినది ఈ మందులను పడమట లయన్సు క్లబ్‌వారు ఉచితముగా పశు సంవర్ధక శాఖవారి ద్వారా పంపిణీ చేశారు.

విజయవాడ పశు వ్యాధి పరిశోధన కేంద్రానికి చెందిన నిపుణులు వీనిని పరీక్షించారు.

ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ గవర్నరు శ్రీ యన్.ఛాటియా ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భములో జరిగిన సభకు పడమట లయన్స్ క్లబ్ (ప్రసిడెంట్) అధ్యక్షత వహించారు. డా॥ఆంధ్రకేశరరావు, డా॥లోక నాథరావు, డా॥ వి. నారాయణరావులు ఉపన్యసించారు.

కుటుంబ నియంత్రణ శిబిరంలో ఉపాధ్యాయులకు శిక్షణ

నందిగామ, అక్టోబరు 23

అక్టోబరు 1 వ తేదీనుండి 30 వ తేదీ వరకు చేపట్టిన కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రంలో 60 మంది టీచర్లు శిక్షణ పొందారు.

సభకు సమావేశమైన అధికారి లక్ష్యాలను వివరించారు. గతంలో ప్రారంభించిన మొదటి వారంలోనే 121 స్టెరిలైజేషన్ ఆపరేషన్లు జరిగాయని ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు.

మండల విస్తరణ అధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు అందరు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనటం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు.

ప్రభుత్వ అస్పత్రిలో సెకండ్ ఎఫ్. డాక్టర్ టి. వి. ఎల్. నరసింహం క్లుప్తంగా వివరించారు.

సెలక్షన్ గ్రేడ్ టీచర్ శ్రీ ఎం. సుబ్బారావు, ఆర్. ఎస్. ఎస్. ఎస

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి.

(ఇంజనీరింగు విభాగము)

టెండరు ప్రకటన

ఆర్. ఒ. సి. నెం. ఇ3—10035/76 ... తి. 21-10-1976.

ఈ దిగువ సెదహరించిన పనులను నిర్వహించుటకుగాను సీలు చేసిన టెండర్లు మునిసిపల్ కమిషనర్ గారిచే గాని లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని తి 12-11-1976 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయములో స్వీకరింపబడును అదేరోజున సాయంత్రము గం. 4-30 నిమిషములకు అక్కడ హాజరయిన టెండరుదార్ల లేక వారి ఎజెంట్ల సమక్షమున తెరువబడును

టెండరు ఫారములు వగైరా వలయువారు తి 9-11-76 వ తేదీనుంచి తి. 11-11-76 వ తేదీ వరకు పురపాలక సంఘ ఇంజనీరువారి కార్యాలయమునుంచి ఆఫీసు పని చేయువేళలలో టెండరుఫారములువగైరా, నిర్ణీత రుసుములు పురపాలక సంఘ ఖజానాయందు చెల్లించి సదరుచువలానాను ఉత్తరముతో జతపరచి, ఇంజనీరుగార్కి దరఖాస్తుచేసి పొందవచ్చును. కాగ ఎట్టి పరిస్థితిలోను వాటి ఖరీదు క్రింద కట్టిన సొమ్ము వాపసు చేయబడదు.

1. నిర్ణీత కాలములోగాని టెండర్లు నిరాకరింపబడును.
2. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిశీలింపబడవు
3. చెక్కులు అంగీకరింపబడవు.
4. రేట్లను అక్షరములలోను, అంకెలలోను కూడా వేయవలయును.
5. షెడ్యూలులోని ప్రతి అయిటమునకు రేట్లు కోటు చేయవలయును.
6. షరతులతో కూడిన టెండర్లు నిరాకరింపబడును

ఎట్టి కారణము తెలుపకుండగనే వచ్చిన అన్ని టెండర్లుగాని లేక ఏ ఒక టెండరుగాని నిరాకరించుటకు పురపాలకసంఘమునకు గాని లేక మరియు కాంట్రాక్టు కమిటీ వారికి గాని సర్వహక్కులు గలిగియున్నారు.

మెడ్యూలు బి.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ	ధరావత్తు ప్రథమ ధరావత్తు	ధరావత్తు హామీ ధరావత్తు	టెండరు ఫారము ఖరీదు	పని పూర్తి చేయు కాలము	అగ్రిమెంటు వివరము
1.	1976-77 సంవత్సరములో ఉత్తర భాగమున రహదారులు, కల్వర్టు డ్రయిన్సు, మెయింటెనెన్సు చేయుటకు ఆర్.సి.ఇ 3-10065/76 2వ కాల్	రు 18,000	రు 450	రు. 450	రు. 5-15	8 మాసములు	ఎల్.ఎస్
2.	రాజమండ్రి దక్షిణ భాగములోనున్న కల్వర్టులు డ్రయిన్స్ మీద ఆర్.సి.సి. కవరింగు స్లాబులు వేయుటకు ఆర్. సి. నెం. ఇ3-20323/76 2వ కాల్	18,100	453	452	10.30	డిటో	డిటో
3.	జమిందారు చింతలరోడ్డు అనగా ఊర్వశి టాకీసు నుంచి కంబమర్తి వారి వీధి ఇంటిని వరకు వెడల్పు రోడ్డు వేసి తారు సర్వేసు వేయుటకు	10 450	260	260	5-15	డిటో	డిటో
4.	అర్కట్టగార్డెన్సు, మునిసిపల్ హైస్కూలుకు మరామత్తులుమరియు పోషణచేయుటకు 2 వ కాల్.	13,200	330	330	8-24	డిటో	డిటో
5.	అన్నపూర్ణమ్మపేటలో మట్టిరోడ్డులు తిరిగి క్వారీ రబ్బిష్‌తోవేయుటకు	14 450	360	360	8-24	డిటో	డిటో
6.	కొండవల్లివారి వీధి అనగా మెయిన్ రోడ్డు నుండి వక్కలగూడెం పబ్లిక్ లైబ్రెరీ వరకు మరామత్తులుచేసి తారు రోడ్డు వేయుటకు. ఆర్.సి.ఇ 20328/76 - 2 వ కాల్	15,400	385	385	8-24	డిటో	డిటో
7.	కొత్తపేట మెయిన్‌రోడ్డు అనగా శ్యామలాంబరోడ్డు నుండి శ్యామలాంబ గుడి వీధి వరకు మరామత్తులుచేసి తారురోడ్డు వేయుటకు. ఇ3-20321/76 - 2 వ కాల్	16 700	418	417	10-30	డిటో	డిటో
8.	సుంకరవారి వీధి రోడ్డునకు బి. టి సర్వేసు వేయుటకు ఇ3 7826/76 - 2 వ కాల్	22 500	563	563	10-30	డిటో	డిటో
9.	అడపికొలను వారి వీధికి అనగా వైగ్రాంరోడ్డు నుండి రంగావారి రోడ్డు వరకు మరామత్తులు చేసి పోషణ చేయుటకు మరియు బి. టి రోడ్డు వేయుటకు ఇ3-17047 76 - 2 వ కాల్	28,500	713	712	15-45	4 మాసములు	డిటో
10	గౌరవారు వీధికి అనగా వైగ్రాం రోడ్డు వరకు మరామత్తులుచేసి బి టి సర్వేసు చేయుటకు ఇ3-17057/76 - 2 వ కాల్	28,800	720	720	15-45	డిటో	డిటో
11	28 వ వార్డులో అనగా గ్రాడీపేట ఏరియాలో క్వారీ రబ్బిష్‌రోడ్డు వేయుటకు ఇ3-17051/76 2 వ కాల్	29 600	740	740	16-48	3 మాసములు	డిటో
12	పోలిశెట్టివారి వీధి అనగా బాటరు వర్క్స్ రోడ్డు జంక్షను నుండి గుండావారి వీధి వరకు మెటల్‌రోడ్డు వేసి తారు సర్వేసు చేయుటకు ఇ3-26329 76 - 2 వ కాల్	31,100	778	777	16-48	డిటో	డిటో
13	సంగాచారోడ్డు నుండి కంచుమర్తి వారి వీధి వరకు గల మెయిన్‌రోడ్డు కు మరామత్తులు చేసి, పోషణ చేసి తారు సర్వేసు చేయుటకు అర్ సి ఇ3-17036/76 2వ కాల్	48 000	1200	1200	20-60	4 మాసములు	డిటో
14	మునిసిపల్ బాలికల పాఠశాల నుండి కాంపేటు మార్కెట్టు వరకు రోడ్డును మెటల్ చేయుటకు ఇ3-17038/76 - 2 వ కాల్	48 900	1223	1222	20-60	డిటో	డిటో
1	1976-77 సంవత్సరంలో దక్షిణ భాగము హైవేస్, కల్వర్టులు డ్రయిన్స్ మెయింటెనెన్సు, మెటిరియల్స్ కు ఇ3 10066/76 2 వ కాల్	13,700	343	342	15-15	3 మాసములు	డిటో
16	కాపు వీధి మార్కెట్టులో క్రొత్తగా ఎ సి షీటుతో 7 రూములుగల కొట్టు ప్రతిపాదించిన కొట్లను అనుకొని కొత్తగా కట్టడమునకు	10 000	250	250	5-15	డిటో	డిటో
17	1976-77 సంవత్సరము తాళ్లపేట మార్కెట్టు షెడ్లు పోషణ మరియు బి టి వేయుటకు	13 000	325	325	8-24	2 మాసములు	డిటో

(సం.) ఎ. సుబ్బారావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసర్,
రాజమండ్రి మునిసిపాలిటీ, రాజమండ్రి

హిమాలయ ప్రాంత రహదారులో ఓర్పు నేర్పుగల కంచరగాడిద

న్యూఢిల్లీ అక్టోబరు 23

సుదూర దుర్గమ ప్రాంతాల్లో గల మన జవానులకు ఆహారం తదితర సరఫరాలను దూర ఎడవడంలో వైమానిక దళంపాత్ర ఎంతగానో వున్నప్పటికీ ఎత్తయిన ప్రదేశాలను సునాయాసంగా అధిరోహించగల కంచర గాడిదల అవసరం మాత్రం మన సైన్యానికి యిప్పటికీ ఎంతగానో వుంది

కంచర గాడిదల పెంపకం శిక్షణ క్షేత్రాలన ఎన్నింటినో మన సైన్యం నిర్వహిస్తున్నది వేలాది కంచర గాడిదలు ప్రతిరోజు తమ డ్యూటీని ఎంతో ఎట్టుదలతోనూ ఓర్పుతోనూ ఎటువంటి గిడుకీలు పెట్టకుండా ఎత్తయిన ప్రదేశాలలో - అది వేసవి కాలమైనా, చలికాలమైనా- చేస్తూ వున్నాయి

ఉత్తర తూర్పు మండలంలోని పిట్ట పీఠమనని జామ్యావత పర్వత శిఖరాలలో 14000 అడుగుల ఎత్తున కాపలా కాస్తున్న మన జవానులకు కంచరగాడిద కనిపిస్తే పట్టరాని ఆనందం కలుగుతుంది వారి అవసరాలన్నిటినీ అదిమోస్తుంది మందుగుండు బట్టలు, ఆహారం, తుపాకులు ,ఒకేమిటి తిరుగు ప్రయాణంలో వారి కుటుంబాల టపాను తీసుకొస్తుంది పర్వత సానువులలోని శిబిరంతో వారికి గల సజీవ సంబంధం వాస్తవంగా కంచరగాడిదలనే చెప్పుకోవాలి

మనదేశ ఉత్తర తూర్పు, సరిహద్దును చేరుకోవాలంటే మిక్కిలిఖనను కూల వాతావరణం గల ఉన్నత పర్వత శ్రేణులను దాటి వెళ్ళాలి ఎత్తయిన ప్రదేశాలలోవుండే అసౌకర్యాల మాట అటుంచి అక్కడ సంవత్సరం పొడవునా మంచు లేదా వర్షపు తుపానులు సర్వసాహజ్యంగా వీస్తాయి సరియైన రోడ్లు మార్గాలు లేకుండా అంతా ఎత్తున గల మనజవానులను పోషించడం కంచర గాడిదల సహాయం లేకుండా సాధ్యం కాదు

ఇట్టి ఎగుడుదిగుడులకు తట్టుకునే ఏకైక జంతువు కంచర గాడిద ఒక్కటే ఇదుకైన దారులు ఎముకలు కొరికేచలిలో విశ్వాసపాత్రంగా ముందుకు సాగేఇదొక్కటే కర్తవ్యైన్యంఅగ్నివర్షంకురిపించినా సరే అదుపు బెదురులేకుండా ముందుకు సాగుతూనే వుంటుంది

కంచర గాడిదకు పనిదినం ఉదయం ఆరుగంటలతో ప్రారంభ మౌతుంది శనగలదానా యిచ్చి ఒకగంట మాలీసు చేసిన అనంతరం వేడినీటిస్నానంచేయిస్తారు తరువాత ఎండుగడ్డి యిస్తారు ఎనిమిది గంటలకు సానువులోని శిబిరం నుండి 60 70 కిలోలబరువుతో ఒయుదేరి దాదాపు 30 కిలోమీటర్లు ప్రయాణించి సాయంత్రం 4-30 గంటలకు తిరిగివస్తుంది వీని వెంటవుండే డ్రయివర్లు ఎట్టివిలా త్యాగనిరతి తక్కువేమీ కాదు దుర్గమ మార్గపు దురవస్థలతో కఠోర వాతావరణ పరిస్థితులను వీరు ఎదుర్కోవలసివస్తుంది

కంచర గాడిదలు డ్రయివర్లను రక్షించిన ఘటనలు ఎన్నో వున్నాయి

తూర్పు రింగంలో కంచర గాడిద కళ్లేన్ని ఎట్టుకొని గిమ్యాన్న చేరుకుంటున్న పాయిరామ్ కాలు జారి చేలాది అడుగుల లోతుగలలోయలోపలో జీవన్మరణ పోరాటం జరుపుతూ కళ్లాని లాగి సంజ్ఞ చేశాడు వెంటనే కంచర గాడిద తన కళ్ళెముతో సురక్షిత ప్రాంతానికి తన యజమానిని ఈడ్చుక వచ్చింది

కాలుష్యాలపై సదస్సు

ఎలూరు అక్టోబరు 23

గ్రామాల పట్టణాల, పారిశ్రామిక ప్రాంతాల ఎరిపుభ్రత పాత్రి, కాలుష్యం ప్రజలకు తెచ్చిపెడుతూ వున్న ప్రమాదాన్ని జన బాహుళ్యం దృష్టికి తెచ్చి నివారణోపాయాలను కనుగొనుటకై భారత ప్రభుత్వ యాజమాన్యాన ఎని చేస్తున్న ఫీల్డు ఎర్లినిటీ డైరెక్టరేటు ఈ నెల 10 న ఈ కాలుష్యాలపై యిక్కడ సదస్సు జరిపింది

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీ జె వేణుగోపాలరావు అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ శ్రీ జి కె రెడ్డి సదస్సును ప్రారంభించారు

జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ బి వి జె సోమయాజులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

కవులు - కళాకారులు - ఉపాధ్యాయులు న్యాయవేత్తలు పురప్రముఖులు అనేక మంది హాజరయినారు

ఎరిపుభ్రతకు అధికంగా లేకపోవడంవలన ఇంతలో పారిశ్రామిక కాలుష్యం ప్రమాదం లేదని అయితే దానినిఉపేక్షించరాదని పట్టణ గ్రామీణ ఎరిసరాల కాలుష్యానికి ప్రజలు ప్రాణంతకులు కాకపోవటం అత్యంత హీనులై వుండటం ప్రభుత్వం అధికారులు కొంతవరకు ప్రజలు కూడ ఈ అపరిశుభ్రతకు కారణమని వక్తలు ప్రసంగించారు

ఎహార స్థలాలు, పార్కులు తగినంతగా యేర్పాటు చేయాలని, వున్న వాటిని నాశనం చేసేవారిని కఠినంగా శిక్షించాలని చెప్పారు

శ్రీయుతులు శీర్ల బ్రహ్మయ్య కె వి సుబ్బారావు శంకరరావు ఎ సర్వేశ్వరరావు ఇ రామచంద్రన్, కె రామచంద్రమూర్తి, జి వీ భద్రరావు వి రాజేశ్వరరావు. బండ్ల మూడి డాక్టర్ జగన్మోహనరావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఫీల్డు ఆఫీసర్ శ్రీ కె రామచంద్రరావు స్వాగతం పలుకగా గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ శ్రీ జలా చంద్రరావు వందనసమర్పణ చేశారు (వి వి)

కళ్యాణదుర్గం తహశీల్దారుకు మెమొరాండం

కళ్యాణదుర్గం అక్టోబరు 21

కళ్యాణదుర్గం తాలూకాలో వెంటనే కరువు ఎనులు కల్పించాలని కోరుతూ యీ నెల 20 వ తేదీన తాలూకా కమ్యూనిస్టుపార్టీ యువజన సమాఖ్య తరపున తహశీల్దారు కార్యాలయంలో మెమొరాండం సమర్పించబడింది

తహశీల్దారు లేనందున హెడ్ తమస్తా డిప్యూటీ తహశీల్దార్ వచ్చి మెమొరాండంలోని అంశాలను తెలుసుకొన్నారు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి యస్ శర్మ వర్తులులను వివరించారు అక్కడికక్కడే అనంతపురంలోవున్న తహశీల్దారుతో శర్మ ఫోన్‌లో విషయాలన్నీ వివరించారు తన పరిమితులలో వున్న సమస్యల పరిష్కారానికి తక్షణమే సహాయం చేస్తానని తహశీల్దారు హామీ యిచ్చారు వివిధ గ్రామాలు నుండి వచ్చిన వివిధ సమస్యలపై అధికారులకు అర్జీలు యిచ్చారు

కరువు ఎనులు కల్పించటంతోపాటు గంజి కేంద్రాలు పెట్టాలని పశువులకు మేత ఉచితంగా సరఫరా చేయాలని కరువు అన్నులు యివ్వాలని ఇరవై అంశాల కార్యక్రమం గట్టిగా అమలు పర్చాలని కోరారు

ఈ కార్యక్రమానికి తాలూకాపార్టీ యువజన సమాఖ్యనాయకులు శ్రీయుతులు బి ఎం స్వామి ఎం వి రమణ ఎల్ లింగన్న, పి హనుమంతప్ప బి కె నాగిరెడ్డి, కె. తిమ్మప్ప, బి రుద్రయ్య, బి టి రాము, బి తన్నప్పయ్య కె తిప్పస్వామి టి ఆర్ మల్లన్నగౌడ్ దాసన్న మల్లారెడ్డి, బి కె శేషవరెడ్డి నాయకత్వం వహించారు

దీపావళి ప్రత్యేక ఆఫర్ సగదు మరియు ఇతర బహుమతులు గెలవండి

సహాయం కొరకు మొత్తం 10 గల నమూనా

8	17	20	5
14	11	10	1
9	16	13	12
19	6	7	18

మొదటి బహుమతి 1 టెలివిజన్ సెట్ లేక రు 2500- నగదు 2 వ బహుమతి (1) టేపురికార్డర్ లేక రేడియోగ్రాం 3 వ కన్‌సొలేషన్ బహుమతులు 200 లేక ఎత్తున 3 బాండ్ ఆర్‌వర్డ్ హెచ్.పి.నేషనల్ ట్రాన్సిస్టర్ సెట్ ధర రు 270/ సగం ధరకే ప్రమోటర్ల నిర్ణయమే చివరిది

ఎంట్రీఫీలేదు సాదాకాగితంపై పైలాగా 16 గళ్ళను తయారుచేయండి 6 (అడు)నుండి 21 (ఇరువదిఒకటి) వరకు గల అంకెలను ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించి నిలువుగా అడ్డంగా మూలాగా ఎటుకూడినా మొత్తం 54 (ఏబదినాల్గు) వచ్చునట్లు పూర్తిచేయాలి గెలుపొందినవారు ప్యాకింగ్‌ఫీజు పోస్టేజి వారే చెల్లించాలి ఎంట్రీలు హాండీలేక ఇంగ్లీషులో పంపండి ఫలితాలకు స్వంత చిరునామా కలిగి స్టాంపులు అంటించిన కవరు పంపాలి ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి లావాదేవీలు ఢిల్లీ కోర్టులో చివరి ముగింపుతేదీ 8-11-1976

SHAKTI ENTERPRISES (VA-25)
Kailash Nagar Delhi-110031

గుడివాడలో ఫిలిం ఫ్యాన్స్ మహాసభ

డిసెంబరు 11 12 తేదీలలో

విజయవాడ అక్టోబరు 23

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ 28 వ వార్షిక మహాసభలు డిసెంబరు 11, 12 తేదీలలో గుడివాడలో జరగనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రకటించారు.

కృష్ణాజిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షులుగా, శ్రీ అట్లూరి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

11,890 మంది టికెట్‌లేని ప్రయాణీకుల పట్టివేత

సెప్టెంబరులో - దక్షిణ మధ్య రైల్వేలో

హైదరాబాద్, అక్టోబరు 24

సెప్టెంబరు మాసంలో టిక్కెట్లు లేని 11 890 మంది నుండి, లగేజి చెల్లించని 8,382 కేసుల నుండి దక్షిణమధ్య రైల్వేకు చెందిన టికెట్ చెకింగ్ సిబ్బంది రు 2 67 లక్షల జరిమానాలు వసూలు చేశారు

సెప్టెంబర్ లోనే సరైన టికెట్ లేని ప్రయాణీకులు 1611 మందిని పట్టుకొని విచారించి వారిలో 284 మందికి రు. 5,047 జరిమానా విధించారు. 1158 మందికి జైలు శిక్ష విధించారు.

పరిశంగా ఈ సంవత్సరం సెప్టెంబర్‌లో బుకింగ్ వద్ద అమ్ముడు పోయిన టిక్కెట్లు ఖరీదు రు. 3 02 కోట్లు. గత సంవత్సరం ఇదే మాసంలో రు 2.52 కోట్లు మాత్రమే వచ్చింది.

అక్టోబరు 13 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు గుంటూరు పరిసర స్టేషన్లలో 181 టిక్కెట్లు కొనకుండా తిరిగేవారి వద్దనుండి 126 లగేజీ చెల్లించని కేసులనుండి 4351 రూపాయలు వసూలు చేశారు.

టిక్కెట్లులేని 70 మందిని విచారించి ఒక్కరికి రు 22½ జరిమానా విధించి 56 మందికి జైలుశిక్ష వేశారు. మరో 13మందికి కోర్టు ముగిసేవరకు శిక్షవిధించారు.

(వి. వి.)

సెప్టెంబర్‌లో 493 యూనిట్లపై రైల్వే నిఘా శాఖ తనిఖీ

హైదరాబాద్, అక్టోబరు 24

రైల్వేలకు చెందిన ముఖ్య స్టేషన్‌లలోని రిజర్వేషన్ కార్యాలయాలు ముఖ్యమైన రైళ్ళు, గూడ్సుషెడ్డు .లోకో షెడ్లు. బుకింగ్ మొదలగు 493 యూనిట్లపై దక్షిణ మధ్యరైల్వేకు చెందిన నిఘా విభాగం సెప్టెంబరు అంతరు వారంలో తనిఖీ చేసింది. 32 యూనిట్లపై దర్యాప్తు జరిపారు.

పరిశంగా ఒక ఉద్యోగిని డిస్‌మిస్ చేశారు. ఏడుగురిని సస్పెండ్ చేశారు. 54 మందికి యింక్రిమెంట్లు రద్దు చేశారు. మరో 230 మందికి స్వల్ప శిక్షలు విధించారు.

రేడియో

మంగళవారం అక్టోబరు 26
శక 1898 కార్తీక 4

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని. 6.50 వ్యాఖ్య. 7 15 చైతన్యరథం. 7.30 చిత్రసీమ - మాతృమూర్తి లక్ష్మణదేవ, గాజుల కిష్టయ్య, తులసి, ఓ సీతకత్త, కన్నెవయసు, జీవితచక్రం, బలిపీఠం. 8.30 పి. కుప్పస్వామి - వయొలిన్. 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలకు. 12.05 ప్రాథమిక పాఠశాలలు; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ - దేశోద్ధారకులు, కోడెనాగు, పెద్దలు మారాలి, మనుషులు మారాలి, మానవుడు-దానవుడు, దేవత;2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 ఈ పాట నేర్చుకుందాం: 5.45 పి. కుప్పస్వామి - వయొలిన్, 6.35 గ్రామసీమలు: 7.10 ఇల్లు-వాకిలి- పాడి పరిశుభ్రత దారులకు కొన్ని చిట్కాలు, ప్రసంగం. 7.45 ఈనాటి విషయం. 8.00 మాల - నాటకం, రచన . ఎమ్. సి. ఎ. శేఖర్: 8 30 కవితాగోష్ఠి. 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్. 9.45 రాగం, తానం, పల్లవి - అన్నవరపు రామస్వామి - వయొలిన్ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, దేశభక్తిగేయం. 6.15 భక్తిరంజని. 7.15 చైతన్యరథం. 7.30 లయ విన్యాసం-ఈమని రాఘవయ్య-డోలు. 7.46 ఒక్కొక్కమెట్టు, సమర్పణ ఎమ్. వి. ఎస్. ప్రసాద్. 8 30 మహేంద్రవాడ కామేశ్వరరావు -వయొలిన్. 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 మహేంద్రవాడ కామేశ్వరరావు - వయొలిన్. 1.00 చిత్రతరంగిణి. 1.30 వనితావాణి - జన్యుశాస్త్ర విశేషాలు - ఎ విజయలక్ష్మి ప్రసంగం, పశ్చిమాకాశాన - ఎదచిత్రం పి. కృష్ణకుమారి, అళియాలు - సత్యలిశాలు ఎన్. పద్మజానిర్మల. 2.10 ఉన్నత పాఠశాలలకు. 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (దేశభక్తిగేయం) 5.45 హిందీ పాఠం. 6.30 యువవాణి - వరకట్నం - ఎమ్ ఎ రహిమాన్ కవిత, మంచిని పెంచిన మనుషులు - ఎమ్. ఇందిరాదేవి కథానిక; 7.15 వంటసీమలు - కె సుబ్బాయమ్మతో సంభాషణ. 8.00 నాటకం. 8.30 పొన్నా - పొగడ. 9.15 స్పాట్ లైట్. 9 30 ఆకాశీయ కార్యక్రమం- ఇంగ్లీషు ప్రసంగం, 9.40 రాగం, తానం, పల్లవి-అన్నవరపు రామస్వామి వయొలిన్, దండమూడి రామమోహనరావు - మృదంగం 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం. 6.05 భక్తిరంజని, 7.45 ఆరాధన-హిందీ భక్తిగేయాలు.

ప్రసారము II

12.05 మధుమంజరి. 1.00 ఎన్. రమణి - వేణువు

(I, II ప్రసారాలలో మిగతాకార్యక్రమాలు వి. వలె)

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (దేశభక్తిగేయం); 5.45 హిందీ పాఠం; 6.50 ఉషఃకాంతులు 7.00 మార్కెట్ ధరలు, వాతావరణం. 8.00 నాటకం. 8.30 స్వరమాలిక. 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్. 9.45 రాగం. తానం, పల్లవి - అన్నవరపు రామస్వామి - వయొలిన్. 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదువలె)

కడప

ప్రసారము I

6.00 వందేమాతరం, ఘనప్రభాతం. 6.10 భక్తిరంజని. 7.30 కర్ణాటకసంగీతం ముత్యాలపాటి సరసింహులు బృందం - నాదస్వరం. 8.30 చిత్రమంజరి - మనుషులంతా ఒక్కటే, మగాడు, పండంటి సంసారం, భక్త కన్నప్ప, రంగుల రాట్నం, రాముడు భీముడు, పుణ్యవతి.

ప్రసారము II

12.05 కర్ణాటక సంగీతం - ముత్యాల పాటి సరసింహులు బృందం - నాదస్వరం: 1.00 చిత్రలహరి - ధనమా దైవమా, జీవనతరంగాలు, మనుష్యుల్లో దేవుడు, నోము ఎంత్ర పిండం.

ప్రసారము III

5.45 చిత్రమాల-తులసి సుండి. 6.50 రాయలసీమ దరలు, వాతావరణం: 8.00 నాటిక. 9.45 రాగం, తానం, పల్లవి - అన్నవరపు రామస్వామి - వయొలిన్ (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

తిరువూరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు

తిరువూరు, అక్టోబరు 23

తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు యిటీవల జరిగాయి.

శ్రీ పానికొండ వెంకటరెడ్డి చైర్మన్‌గా, శ్రీ గజ్జల పుల్లయ్య వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు.

అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టర్ శ్రీ వి పాపిరెడ్డి యీఎన్నికలు నిర్వహించారు.

ఆంధ్రా యూనివర్శిటీ స్వర్ణోత్సవాలు వాయిదా

విశాఖపట్నం, అక్టోబరు 24

ఆంధ్రా యూనివర్శిటీ స్వర్ణోత్సవాలు వచ్చే జూన్ నెలవరకూ వాయిదా వేయాలని విశ్వవిద్యాలయ వర్గాలు కొన్ని తెలిపాయి.

ముందు నిర్ణయించినట్లు జనవరిలో జరిగే ఉత్సవాలను రాష్ట్రపతి వక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించాల్సి వుంది. అయితే రాష్ట్రపతి సౌకర్యార్థం వాయిదా వేయడం జరిగిందని ఆ వర్గాల కథనం.

అక్టోబర్ 29 త్రిమూర్తి పిక్చర్స్ సమర్పణ
విడుదల! ఉదయం ఆటతో
పాలేరోళ్లు
కలర్
భలే దొంగల నాయకులుగా హీరో కృష్ణ నటించిన యాక్షన్ చిత్రం!
నిర్మాత కెయస్ ఆర్ దాస్
దర్శకత్వం పాలగుమ్మి పద్మరాజు
సంగీతం సత్యం
DIMPLE
గమనిక :- విజయవాడ అన్నపూర్ణ (ఎ.సి.) థియేటర్‌లో 28-10-76న ఉదయం 9-30 గంటలనుండి 11-30 గం॥ వరకు మొదటి వారంరోజులకు డీలక్స్ సర్కిల్‌కు అడ్వాన్సు బుకింగ్ కలదు.

1000 మంది ఏజెంట్లు కావలెను
ఆంధ్రప్రదేశ్ అంతటా స్త్రీ, పురుషులు
ప్రతి పట్టణము - ప్రతి గ్రామమునుండి
ఆకర్షణీయమైన కమీషన్‌పై
నెలకు రు. 500 నుండి రు. 2000 వరకు
తీరిక సమయంలో
ఉచిత ఏజెంట్ కమీషన్ మరియు, స్కీము వివరాలు పొందండి.
సంప్రదించండి / వ్రాయండి
మీకు దగ్గర లోని బ్రాంచీకగాని
లేక
గుజరాత్ సేవింగ్స్
* 5-1-751 బ్యాంకు స్ట్రీట్, కోఠి, న్యూ తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా, టెలిఫోన్ 53706 హైదరాబాద్-1.
* బీచెంట్‌రోడ్, గాంధీనగర్, కోటావారి బిల్డింగ్స్, విజయవాడ-3.
* 46-22-5, స్టేషన్‌రోడ్, వైజాగ్-530004
* అన్ని రోజులలోనూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 9 గంటల వరకు పనిచేయును.
బ్రాంచీలు
* 38-39 చంద్రలోక్ బిల్డింగ్, 111 సరోజినీదేవిరోడ్ కోఠమండర్‌కెదురుగా, సికింద్రాబాద్-3. టెలిఫోన్ 72639.
* 3-4-577, బోర్డు ఆఫ్ రెవిన్యూ (ఎక్సైజ్) ఎదురుగా నారాయణగూడా, హైదరాబాద్-500029
* సుభాష్ రోడ్, సంతోష్ స్ట్రీట్స్ కెదురుగా, సికింద్రాబాద్-3
* డా॥ సుబేదార్స్ క్లినిక్ పైభాగం, గాంధీచౌక్ విజాయవాడు
అనంత లాడ్జి బిల్డింగ్, హనుమకొండ బారాస్తా, వరంగల్ జిల్లా.
లేదా హెడ్ ఆఫీసు 518 కల్పాదేవి రోడ్, బొంబాయి-400002
టెలిఫోన్స్ 310605, 310533.
పాత ఏజెంట్లు, ఏజెంట్ల నంబర్లు యథాతథంగా వుంటాయి
అన్ని కొత్తగ్రూపులకు భారతదేశమంతటా బ్రాంచీలు కావలెను.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : సి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్. విజయవాడ 520004. R. No. 1138/75